

# తిరిగిరాని వసంతం

మల్లాది సూరిబాబు

ఒకరోజు టపాలో ఒక పంజాబీ పత్రిక వచ్చింది. దాంతోబాటు ఒక ఉత్తరం డ్రాఫ్టు వచ్చాయి. 'మీ కథని పంజాబీలోకి అనువదించి మా పత్రికలో ప్రచురించాం. బుక్‌పోస్టులో పత్రిక పంపుతున్నాం. చంద్రునికొక నూలుపోగులాగా మేము పంపిన సొమ్ము మీరూ సహృదయంతో స్వీకరించ వలసిందిగా ప్రార్థిస్తున్నాం'

ఆనందం అంతకు మించిన ఆశ్చర్యం కలిగాయి. మా వూళ్లోవున్న ఎన్. సి.సి. ఆఫీసరు సర్దారు జోగిందర్ సింగుచేత ఆ కథ చదివించుకున్నాను. కథపేరు 'శరణార్థి'. పంజాబు విభజననుగురించి నేను ఎప్పుడో రాసిన కథ. పంజాబీ అనువాదం 'కమల్ మిత్రా', పత్రికా సంపాదకులకు నా కృతజ్ఞత తెలియపరుస్తూ, తెలుగు వచ్చిన ఈ పంజాబీ అనువాదకుడి చిరునామా పంపవలసిందిగా ప్రార్థించాను.

రెండు వారాలు గడిచాయి. మూడవ వారంకూడా దాదాపుగా పూర్తికావచ్చింది. పత్రికనుంచి సమాధానం రాలేదు. పంజాబులోని ఒక మారుమూల నగరంనుంచి ఉత్తరం వచ్చింది. ఈ ఉత్తరంతోపాటు డ్రాఫ్టు జతపరచి వుంది.

'మా సాంస్కృతిక సంఘం వార్షికోత్సవం ఈ నెల 28 తేదీన జరుగుతుంది. ఆ ఉత్సవంలో మిమ్మల్ని సన్మానించాలని మా సంఘం ఏకగ్రీవంగా ఆమోదన జరిపింది. సభకు మా నగరం మ్యునిసిపల్ చైర్మన్‌గారు అధ్యక్షత వహిస్తారు. మీ అంగీకారాన్ని టెలిగ్రాము ద్వారా తెలియపరచ వలసింది.

నాకు సన్మానమా! అనుకున్నాను

'వస్తున్నాను' అని టెలిగ్రాము ఇచ్చాను.

అన్ని సన్మానసభల లాగానే అదీ జరిగింది. నన్ను ఇంద్రుడని చంద్రుడని పొగిడారు. సాహిత్యానికి అపారమైన సేవ చేశానని అన్నారు కవినే కాకుండా మహా పండితుడనని, పంజాబునుగురించి కథలు రాసిన తొలి దక్షిణాత్యుడివి నేనేనట. ఔత్రాహికులయందు కోపం కాని ద్వేషం కాని లేకుండా, నా కథలో ఎంతో సానుభూతి కనిపిస్తుందట. మా పూర్వీకులు ఏదో తరంలో ఆంధ్రప్రాంతానికి వలస వెళ్ళిన పంజాబీలు అయివుంటారట... వగైరా... వగైరా...

శ్రోతలు ఉపన్యాసం శ్రద్ధగా వినడమే కాకుండా మధ్య మధ్య తరుణాన్ని అనుసరించి చప్పట్లు కొట్టడం హర్షధ్వానాలు చేయటం వంటి పనులు చేసి సభను తమకు వీలైన పద్ధతిలో రక్తి కట్టించారు

నేను మాట్లాడవలసిన తరుణం వచ్చింది. నమ్రత, సౌమ్యం, సమాధానం చెబుతూ ఆంధ్రదేశంలో ఎన్నో మించిన రచయితలు కోకొల్లలుగా వున్నారని దేశరక్షణకు, స్వాతంత్ర్య సుస్థిరతకు ఎన్నో త్యాగాలు చేసిన పంజాబు దేశమన్నా మా అందరికీ ఎనలేని గౌరవమని, అంతేకాకుండా ఇంజనీరింగ్ విషయాలలో పంజాబీలు అసామాన్యులని, ధీరులని, చెబుతూ, నాకు జీవితంలో తొలిసారిగా జరిగిన సన్మానం పంజాబుదేశంలో జరగడం పూర్వజన్మ పుణ్యంగా భావిస్తున్నానని పంజాబు

మళ్ళీ మళ్ళీ రావాలనే ఆకాంక్ష మనస్సులో చిరస్థాయిగా నిలుపుకుంటున్నానని వారికి మనవి చేసుకున్నాను.

అంతటితో ఆ సభ ముగిసింది...కాని రస్వంత వెలితి లేనిదే జీవితం పరిపూర్ణంగా రాణించదుగా!...

సభ అనంతరం షడ్రసోపేతంగా విందుభోజనం.

అనంతరం ఆవిడని పరిచయం చేశారు మీకథను అనువాదం చేసిన 'మిసెస్' కమలామిత్రా'

ఆవిడ ముఖంలో విషాదంగాని దుఃఖంగాని లేదు చిరునవ్వు చిద్విలాసమే కనిపిస్తోంది.

కాని పరిశీలనగా చూసినవారికి నా ముఖంలో ఆశ్చర్యం అపనమ్మకం కనిపించాయి.

'నమస్తే!'...అని ఆవిడ కంఠం సహజంగానే అన్నది.

'నమస్తే!' అని నా కంఠం ఏదో లోకంలోంచి పలికింది.

'చాలా రోజుల తరువాత కలుసుకున్నాం' అని ఆవిడ చక్కటి తెలుగులో అన్నది.

'ఇరవై సంవత్సరాలు' అని నేను అన్నాను

'అప్పుడే ఇరవై సంవత్సరాలు గడిచిపోయాయా?'

'కాలం ఎవరికోసం ఆగదు!'

'ఏమే!!...పిల్లలెందరు?'

'బ్రహ్మచారిని'

ఆవిడేదో అడగబోయింది. కాని అంతలోనే ప్రశ్న మారింది.

పంజాబు మీకు నచ్చిందనుకుంటాను?

'జీవితంలో ఎన్నటికి మరిచిపోలేను.'

'థాంక్స్!'

'ఈ సన్మానానికి వెనుక ఎవరున్నారో నాకు అర్థమైంది.'

'నేను నిమిత్తమాత్రురాలిని!'

'ఈ విషయంలో మాత్రంకాదు...'

ఆవిడ నవ్వింది. 'కథలు రాయి అంతేగాని కథలో పాత్రగా మాత్రం మారిపోవద్దు.'

'ఎందుకని?'

'కథల వరదాకు, కాలక్షేపానికి రాసుకునేవి. జీవితం అల్లాకాదు. అనుక్షణం చాలా సీరియస్‌గా తీసుకోవలసింది ఈ వేదాంత చర్చకేంగాని, మావారిని పిల్లలని చూద్దువుగాని రా!'

వాళ్ళ యింటికి వెళ్ళాను. అది లక్ష్మీనివాసం. ఎటు చూచినా మూడు పువ్వులు ఆరుకాయలు. కనుచూపుమేరలో కనిపించేదంతా సిరిసంపదలే.

నా మనువానికి భంగం కలిగించిన మాట 'ఇదంతా నీ చలవే!! రామం!'

నేను నవ్వడానికి ప్రయత్నం చేశాను.

'ఉపకారం చేస్తున్నామంటూ అపకారం చేసేవాళ్ళకంటే అపకారం చేస్తున్నామంటూ ఉపకారం చేసేవాళ్ళే గొప్పవాళ్ళు కాదా?'

నేనేం మాట్లాడలేదు.

'రచయితవిగా తీరికగా ఆలోచించు. ఇరవై సంవత్సరాల విషయం, ఒక్క క్షణంలో ఎలా తేలుతుంది?'

'నేను చెయ్యగలిగిందల్లా మా వూరికి తిరిగిరావడమే'

సన్మానం విశేషాలు ఏమిటని మా ఆఫీసులో అంతా అడిగారు, దానికి నా చిరునవ్వే సమాధానం.

కాని ఆ చిరునవ్వు పెదవులమీదనుంచి వచ్చిందే హృదయంలోంచి రాలేదు. ఎందుకంటే మనసార నవ్వడం మరిచిపోయి ఇరవై సంవత్సరాలైంది.

ఇరవై సంవత్సరాల క్రితం ఒక రోజున వసంత మొలిచింది.

'ఆ అమ్మాయిపేరు కమల.'

ప్రపంచమంతా పరిమళాలతో నిండి బ్రతుకే ఒక తియ్యని కలగా కనిపించే జీవిత వసంత కాలం.

మన్మధుడొచ్చాడు. పూలబాణాలు వేశాడు.

వసంతుడొచ్చాడు, వలపు కరిగింది.

మలయ సమీరం మొలిచ్చింది విరహోద్దీపన కల్పించింది

హృదయానికి మనస్సు ఇచ్చిన సలహా 'పెళ్ళిచేసుకో'

'నన్ను పెళ్ళిచేసుకుంటావా కమలా?' అని అడిగేశాను

చిరునవ్వుల వెన్నెల నావంక నిర్భయంగా చూసి 'మీ పెద్దల ఆశీర్వచనం తీసుకుని రా' అని షరతు పెట్టింది.

పెద్దల ఆశీర్వచనం నా కోసం ఎదురు చూస్తోంది:

'ఈ పెళ్ళి నువ్వు చేసుకుంటే నా చావు ఖాయం!' ఇది అమ్మ శపథం.

'ఆస్తి నా స్వార్జితం. చిల్లిగవ్వ ఇవ్వను. ఏ మఠానికో రాసి నా దోవను నేను చక్కాపోతాను' ఇది నాన్న నిర్ణయం.

'నిన్ను ట్రైనింగ్‌కు ఫారెన్ పంపిద్దామని అనుకుంటున్నాను. తలతిక్క వేషాలు వేసి ఉద్యోగాన్ని భవిష్యత్తుని పాడుచేసుకోవద్దు' ఇది పై అధికారి హుకుం.

'తరతరాలుగా వంశానికి మచ్చ తెచ్చేవాడివి కావద్దు' ఇది బంధువుల ఆదేశం.

'పైసాలేనివాడి ప్రేమకు విలువ వుండదు. ఉద్యోగం, ఆస్తి, అంతస్తు అన్నిపోయి విలువ నీడలేనివాడు, నీ అందాల లైలా, నీ వలపుల జూలియట్ నీకు వెయ్యి ఆమడల దూరంలో వుంటుంది' ఇది మిత్రుల సలహా.

పిరికివాడి మనస్సు వేసిన తులాభారం ఎన్ని తులసి ఆకులు వేసినా ఆస్తి, అంతస్తు, ఉద్యోగం యివే మొగ్గు చూపించాయి.

ప్రేమ వోడిపోయింది.

నిండు పున్నమి రేయి ప్రియుడు ప్రేయసితో చెప్పినమాట, వెన్నెల చల్లగా వుందని కాదు. నక్షత్రాలు మిణు మిణుకు మంటున్నాయని కాదు. మలయ సమీరంలో వెచ్చని చలవుందని కాదు.

నన్ను మరిచిపో కమలా! ఈ పిరికివాడిని మరిచిపో!

కమల కన్నీరు మున్నీరు కాలేదు. ఆత్మహత్య చేసుకుంటానని కాని, అఘాయిత్యం చేస్తానని కాని బెదిరించలేదు.

'ఈ సంబంధం తప్పిపోయింది అన్నయ్యా' అని వాళ అన్నయ్యతో చెప్పింది.

అన్నయ్యతో బాటు ఆ వూరి వరం దరికి ఒకే ఒక చిన్నకోరిక కలిగింది ఈ సంబంధం ఎందుకు తప్పిపోయిందో కనుక్కుందామని...ఆడపిల్లల బ్రతుకుతో చెలగాటం ఆడేవాళ్ళని, పెళ్ళికాని పిల్లలని ప్రేమిస్తున్నామని మభ్యపెట్టేవారిని ప్రశ్నలు అడక్కాలంటే కావలసింది మాటలు కాదు, మర్యాదలుకాదు

బాకులు! బరిసెలు!

అవి పుచ్చుకునే వాళ్ళు వచ్చారు (బతి కుండగానే సమాధిచేసి, కైవల్యానికి సరాసరి పంపుదామని వాళ్ళ ఉద్దేశ్యం.

అది సదుద్దేశమే కాని మంచిపనులు సులభంగా నేరవేరవు కదా? అక్కడకూడా కమలే అడ్డం వచ్చింది. 'ఆయన వంటిమీద ఈగవాలితే నన్ను ప్రాణాలతో చూడరు' అని సరిగ్గా ఆడపిల్లలాగానే మంకు పట్టు పట్టింది.

ఇంటి ఆడపడుచు మాట - కాదనలేక వాళ్ళు వెళ్ళిపోయారు.

నేను ఇంటికి తిరిగి వచ్చాను ... 'కమలను పెళ్ళిచేసుకోవటం లేదమ్మా ...' అని మా వాళ్ళతో చెప్పాను. మంగళ హారతులు నా కోసం సిద్ధంగా వున్నయి.

'నా కడుపున చెడపుట్టాడు' ఇది అమ్మ అన్నమాట.

'డబ్బుకోసం ఏ పనైనా చెయ్యగలడు' అని నాన్న ప్రవచనం.

'లేనిపోని అనవసర వ్యవహారాలతో ఆఫీసు పరువు తీశేశావు.' ఇది పై ఆఫీసరు ఆరోపణ.

'ఇటువంటి తిరుగుబోతుకు పిల్లని ఎవరు ఇస్తారు?' బంధువుల అభిప్రాయం.

'డబ్బుకోసం ప్రేమించిన పిల్ల గొంతుక కోసినవాడివి నువ్వు మనిషివేనా - ఛీ! ఏం బ్రతుకురా ఇది ఒక జన్మేనా?' స్నేహితుల మనస్సులోని కలవరం.

# తిరిగిరాని వసంతం

'ప్రమోషన్ అక్కర్లేదు ... ఇక్కడ నుంచి మాన్యువల్‌కన్నా ట్రాన్స్‌ఫరు చేయండి' అని ఆఫీసర్ని ప్రార్థించాను.

'మీ ఆస్తి నాకక్కర్లేదు మీకునచ్చిన వారికి ఇవ్వండి' అని నాన్నగారిని ప్రాధేయపడ్డాను.

ఇద్దరిదగ్గరనుంచి సమాధానం ఒకటే.

'నోరు మూసుకో!!'

వసంతం మాట ఏనాడో మరిచిపోయాను.

ఆరోజున తుఫాను వస్తుందని మబ్బులు పట్టి లోకమంతా కనుచీకటిగా వుంది. హడావిడిగా ఇంటికి వచ్చాను.

అన్నం వడ్డిస్తూ అమ్మ 'రామం' అని పిలిచింది.


తలయెత్తి ఆవిడవంక చూశాను విజయగర్వం ఆవిడ ముఖంలో కనిపిస్తోంది.

'నీ ప్రియురాలికి పెళ్ళి అయిందిట' మొగుడు పెద్ద ఇంజినియరుట. పన్నెండు వేలు కట్నంట. నీ కిష్టమని చేశాను పరమాన్నం తినటం లేదేం?'

'పాలు విరిగిపోయాయమ్మా...'

'ప్రారబ్ధం ఎవరు తప్పించగలరులే ... ఎవరో కులం కానివాడినే చేసుకుందిట' అదేమిటరా లేచిపోతున్నావు.

'కడుపు నిండిపోయిందమ్మా'




అమ్మ నవ్విన చిరునవ్వు నెయ్యి పిడుగుల శబ్దంలో ఈనాటికి మనస్సులో మార్మోగుతూనే వుంది

కాలం ఏనాడూ ఎవ్వరికోసం ఆగలేదు. నాకోసంకూడా ఆగలేదు

అందరి జీవితాలలోకి వసంతాలు వస్తున్నాయి. నాకు మాత్రం మార్పులేని నిస్తబ్ద, నిర్లిప్త, నిర్జీవ జీవనం ఉపయోగం లేని ప్రమోషన్ వచ్చింది. జీతం నాలుగు అంకెలకు పెరిగింది.

ఎక్కడో ఒక మెరుపు చీకటిలో మెరిసింది. లిప్తకాలపు వెలుగు శాశ్వతమని మనస్సు భ్రమపడింది.

ఈసారి అమ్మ బెదిరించలేదు- నాన్నగారు భయపెట్టలేదు. ఇద్దరూ కలిసి బతిమాలుకున్నారు.

'మేము పెద్దవాళ్ళం అయిపోతున్నాం. నువ్వు ఒక యింటివాడివైతే నిశ్చింతగా కన్నుమూస్తాం పిల్లను మేము చూశాము. నీకు అన్నివిధాల తగిన సంబంధం

చదువులకు సరస్వతి సంపదలకు లక్ష్మి అందచందాలు చెప్పవలసిన అవుసరం లేదు — రంభ. మొదటిసన్నె బంగారం మేలిమి అని' అమ్మసంబరం

'వాళ్ళు కుబేరులు' ఇదేమాట నాన్నగారు ఒకటికి పదిసార్లు అన్నారు. అంతకన్న ఆయనకు కావలసినదేముంది?

పెళ్ళి చూపులకి వెళ్ళినప్పుడు నాకు ఆ పిల్లలో కనిపించింది అందమొక్కటే కాదు ఆ పిల్ల కన్నులలో దాగిన నిర్లక్ష్యం హేళనా! ఆ పిల్ల సిగ్గుపడుతూ కూర్చోలేదు. ధైర్యంగానే నావంక చూసింది.

మేడ చూద్దురుగాని రండి అంటూ అమ్మను నాన్నను వాళ్ళు లోపలకు తీసుకుని వెళ్ళారు.

మేము ఇద్దరం ఒంటరిగా మిగిలాం.

నేను మాట్లాడలేదు ఆ పిల్లే మాట్లాడింది.

'మిమ్మల్ని గురించి ఒక విషయం విన్నాను నిజమేనా' అని అడిగింది

నేను ఉలిక్కిపడి అటు చూశాను. ఆ ప్రశ్న ఏమిటో నాకు తెలుసు.

'నిజమే!' అని అన్నాను.

రేడియోగ్రామ్ ఆన్‌చేసి ఆ పిల్ల లోపలికి వెళ్ళిపోయింది.

అమ్మ, నాన్న. నేను నిశ్శబ్దంగా

# చెవిటివాలోకం

మానవ జనాభాలో సుమారు పది శాతం చెవిటి వాళ్లుంటారు అమెరికాలోని చెవిటి సంస్థ! [నేషనల్ ఎకడమీ ఆఫ్ డెఫ్‌నెస్ ఎండ్ ఇంపెయిర్డ్ హియరింగ్] తన సర్వే లలో తేల్చింది చిన్న పిల్లలో, స్కూలు కెళ్లే పిల్లల్లో కూడా సుమారు ఐదుశాతం చెవిటివారుండొచ్చట. ఇలా తేల్చి చెప్పటమే గాక వారి చెవిటితనానికి కారణాలను, అది నివారించుకోగల మార్గాలను కూడా సూచించింది ఆ సంస్థ.

ఇంతకూ చెవిటితనమంటే ఏమిటి మరి? నిర్వచించాలంటే కొద్దిగాగాని,పూర్తిగ గాని సాధారణంగా వినబడే చప్పుళ్లను వినలేని స్థితినే చెవిటితన వచ్చు. అలాంటి లక్షణంగల వారందరినీ చెవిటివాలోకం అంటుంది మన శాస్త్రజ్ఞుల పిచ్చి మాలోకం. శాస్త్రీయంగా చూస్తే శబ్ద గ్రహణ శక్తిగల జ్ఞానేంద్రియం— అంటే మన చెవిలోని విభాగాల్లో కర్ణాంతరనాళము, కర్ణ భేరి, ఎముకల గొలుసు, లోపలి చెవి మున్నగు వాటికి సంభవించే అపాయాల ద్వారా చెవుడు వస్తుందవ వచ్చు. అదీగాక శబ్ద నాడికిగాని, లేక అది చేరే మెదడులోని శబ్ద కేంద్రానికిగాని అపాయాలు సంభవించినా చెవిటితనం తప్పేమని వచ్చేస్తుంది. ఒక్కోసారి ఇది వంశపారం పర్యంగ కూడా రావచ్చు. కొన్ని సమయాల్లో గర్భిణి స్త్రీలకు సోకే వైరస్‌లవల్ల కూడా శిశువులకు చెవిటితనం సంభవిస్తుందని శాస్త్రజ్ఞుల ఉవాచ.

ఏదో ఒకలాగా ఇలా మానవ జనాభాలో వుండే ఈ లక్షణాలుగల అభాగ్యుల గతేమిటి? వారికి శబ్దగ్రహణశక్తి లేదని సంఘ జీవితంలోని సుఖాలకు దూరంగా వుంచాల్సిందేనా అంటే, కాదుమరి. అలాంటి వారికి కూడా సుఖాన్నిచ్చే మార్గాలను అన్వేషించిన మహానుభావులున్నారు చరిత్రలో.

చెవిటితనంమూలంగ పదజాలాన్ని గ్రహించలేక భాషా మాధుర్యాన్ని చవి చూడలేనివారికి, తమ భావాలను సరిగ వెలిబుచ్చలేని అశక్తులకు పెన్నిధిలాగా తొలిసారిగ పదునారవ శతాబ్దంలో పెడ్రో— డి—పాన్స్ అనే మహానుభావుడు స్పెయినుదేశంలోని చెవిటివారికి విద్య గరపడం ఆరంభించాడు. ఇతని విధానాలను డి— బోనెట్ అనే వ్యక్తి పుస్తకంగ ముద్రిస్తె వాటిని మిగిలిన యిరోపా దేశాలు అనుసరించాయి కాని చెవిటివారికి ఈ రంగంలో ప్రాముఖ్యమైన వ్యక్తి జర్మనీకి చెందిన శామ్యూల్ హీనికె. ఇతడు మౌఖికంగ చెవిటివారికి విద్య నేర్పడం ఆరంభించిన మొట్టమొదటి వ్యక్తి. ఇతని పద్ధతులకు హొరిట్జ్ హిల్ ప్రాముఖ్యం ఇవ్వడంతో ప్రపంచ వ్యాప్తంగ నేడు చెవిటివారు ఎన్నో విద్యాలయాల్లో ఒరల్ ట్రేనింగ్‌ను పొందగలుగుతున్నారు. ఒట్టి విద్యాభ్యాసం మాత్రమే గాక చెవిటివారికి శబ్ద గ్రహణ శక్తి ఒనకూర్చేందుకు వీలుగా అమెరికా, ఇంగ్లాండు దేశాల్లో హియరింగ్ ఎయిడ్స్‌ను కూడా కనిపెట్టారు. ఎలెక్ట్రికల్ గ కూడా పనిచేసే ఇలాంటియంత్రాలను తొలిసారిగ తయారు చేసినవాడు అలెగ్జాండర్ గ్రహాంబెల్.

ఇరవయ్యో శతాబ్దం సగం ముగిసిన తర్వాతనుండి ప్రపంచవ్యాప్తంగ ఏర్పరచబడ్డ విద్యాలయాలు, ప్రభుత్వ స్కూళ్లు. తయారీకాబడ్డ సున్నితమైన యంత్రాలు, వైద్య శాస్త్రజ్ఞులకృషి—వీటన్నిటి ఫలితంగ ఈనాడు ఎందరో చెవిటివారు సాధారణమైన వ్యక్తుల్లాగానే సుఖంగ వుండగలుగుతున్నారు.

ఒక్క అమెరికా దేశంలోనే సుమారు 88.6 శాతం చెవిటివారు విద్యాలయాల్లో విద్యాభ్యాసం లక్షణంగా గావిస్తున్నారు. జర్మనీ, స్వీడన్, జపాన్‌లాంటి దేశాల్లో పిల్ల చెవిటివారికి ప్రత్యేక శిక్షణలు, సదుపాయాలు కూడా ఉన్నాయి. ఇంగ్లాండుదేశంలోని మాంచెస్టర్ విశ్వవిద్యాలయంలో చెవిటివారిని ఉద్ధరించడానికి ఎన్నో రంగాల్లో స్పెషల్ రిసెర్చి కూడా సాగుతూంది. ఇవిగాక ప్రపంచవ్యాప్తంగ నెలకొల్పబడ్డ ఎన్నో సంస్థలు చెవిటివారికి సుఖ జీవనాన్ని కలిగింపచేసే ప్రయత్నాలేగాక, బాగున్నవారికి కూడా చెవుడు రాకుండా ఎన్నో చర్యలు తీసుకుంటున్నాయి. వీటిలో యునెస్కో పాత్ర కూడా ఉంది. చెవుడు అనేది సంభవించకుండా పారిశ్రామిక, మిలిటరీ ఎస్టాబ్లిష్‌మెంట్లుగల ప్రాంతాల్లో ఎక్కువ చప్పుళ్లు ఉండకుండా అరికట్టడం, గర్భిణి స్త్రీలకు వైరస్ సోకుళ్లు కలుగకుండా వైద్య సహాయం, ప్రత్యేక యంత్రాల సరఫరా లాంటివి ఎన్నో చేస్తున్నాయి.

చెవిటితనంతో ఎన్నో సుఖాలను పోగొట్టుకొన్నవారికి కూడా సంఘంలోని ఆనందాన్ని పొందగలిగే ప్రయత్నాలు జరుగుతూంటే వాటిని వద్దంటారా! [మన భారతంలో దృష్టి ఇస్తా, తీసుకోవయ్యా అని కృష్ణ భగవాను డన్నా ధృతరాష్ట్రుడేమో వద్దన్నాడు మరి.]

—పి. రమేష్ నారాయణ

తిరిగిరాని వసంతం

ఇంటిక చేరి పచ్చాం.

'పిల్లా పెళ్లా వున్నారా?' అని ఎవ్వరూ అడగలేదు నేనూ ఆ విషయం ప్రస్తావించలేదు.

పచ్చటి జీవితాలలో ఇంకొక అయిదు వసంతాలు గడిచాయి.

అమ్మ అమరత్వం పొందింది.

నాకు నాలుగు పదులు నిండాయని ఆఫీసు సర్వీసు రికార్డు చెప్పింది జీతం ఇంకొక వెయ్యిరూపాయులు పెరిగింది. కాని చూసేవాళ్ల దృష్టిలో ఇరువదులు దాటిన నాన్నకన్నా పెద్దదిలాగ కని పిస్తున్నానుట

అమ్మలేని లోటు నాన్నగారిలో అడుగడుగునా కనిపించేది నన్నుచూస్తే అంతులేని చిరాకు నవిలి పింగేద్దా మన్నంత కోపం మరి భారిగా వరిచక ఉండు ఆయన అన్నమాట.

పెళ్ళి చేసుకోపోతే పోనీలే...కనీసం ఎవరినన్నా ... అంటూ అంతలోనే నిట్టూర్చి,

'నీకు అంత మాత్రం ధైర్యం కూడానా' అని అన్నారు

నాకు కోపం రాలేదు మనస్సులోంచి నిట్టూర్పుకూడా రాలేదు రెండు అమావాస్యలు గడిచాయి మూడోపున్నమి వచ్చింది రాత్రి హాయిగా నిద్రపోయిన నాన్న మరునాడు లేవలేదు.

ఆయుం నిదుర జీవితం ఆనాటితో పూర్తి అయింది.

ఇంటికి పెద్దవాడిన నేను. ఎవ్వరూ లేని ఒంటరివాడి నయ్యాను.

అక్కర్లేని స్వాతంత్ర్యం అనుభవించలేని వయస్సులో వచ్చింది,

వసంత మెనాడో గడిచిపోయింది. హేమంతం వచ్చింది. గడిచిన బాధలగాథలు శిలగా మనస్సులో మసలుతున్నాయి.

కాని స్పష్టంగా ఒక్క ప్రశ్న మెరిసింది.

ఇంతవరకూ సాధించిందేమిటి ? ఈ జీవికి చివరకు మిగిలేదేమిటి ?

ఒకటికి రెండుసార్లు ప్రశ్నలు మనస్సులో మారోగ్మోగాయి.

'ఈ జీవితం వ్యర్థం కాలేదు. నువ్వు రచయితవి. సంఘాన్ని ముందుకు నడిపించగల మార్గదర్శివి' అని మనస్సు సమాధాన పడ్డది.

'నిర్మలా, నిర్జీవ నిస్సార జీవితం' అని వెయ్యి గొంతుకలతో హృదయం ఘోష పెట్టింది.

కమలమాత్రం నన్ను మరిచిపోలేదు. నేను చేసిన అపకారానికి ఆ మనిషి నన్ను ద్వేషించలేదు. పైగా నన్ను సన్మానించింది. అంతకన్నా ఈ జీవితానికి ఏం కావాలి ?

జీవితానికి తిరిగి వసంత మొచ్చినట్టు అనిపించింది.

'నీ మేలు జన్మ జన్మాలకు మరిచిపోలేను కమలా' అని ఉత్తరం రాశాను. అనతి కాలంలోనే సమాధానం వచ్చింది.

'రామం !

నువ్వుచేసిన మేలుకు నేనే ఎన్నిజన్మలకైనా ఋణం తీర్చుకోలేను. నీ పిరికితనమే నా శ్రేయస్సుకు మూల కారణమైంది. మనస్సులోని బొమ్మని మనస్సే చెరిపివేసింది. కాలం నీమీదకూడా కరుణ చూపిస్తుందని, నువ్వుకూడా జీవితంలో ఒక నూతన అధ్యాయాన్ని ప్రారంభించి వుంటావని అనుకున్నాను. నీ కథలలోని ఆనందం, నీ జీవితానికి ప్రతిబింబమని అపోహపడి; చిన్ననాటి చెలిగా, స్నేహితురాలిగా, ఒక తోటి రచయిత్రిగా. నేను కూడా ఆ ఆనందంలో పాలు పంచుకుందామని, నిన్నుచూసి గర్వపడదామని, నీకు సన్మానం నెపంగా నిన్ను పిలిపించాను.

కాని నీ జీవితం కుక్కలుచింపిన విస్తరి అని తెలిసిన మరుక్షణం నేను ఎంతగా బాధపడ్డానో చెప్పలేను.

జీవితంలో ఇహ వసంతమెలాగూ తిరిగి రాదు. హేమంత మన్నా సుఖమయం చేసుకో. నువ్వు ప్రేమించేవారిని పొందలేకపోతే కనీసం నిన్ను ప్రేమించేవారికన్నా ఆశ్రయం యివ్వు మనస్సుకి సంతృప్తి, ఆత్మకు శాంతి లభిస్తాయి,

పీడకలలాంటి గతాన్ని మరిచిపో ! దాంతోబాటు నన్ను కూడా మరిచిపో !

కమల'! ●

# ధర్మపథం

మానవ జీవితంలో పంచభూతాలూ ముఖ్యాలే ! మానవ శరీరం పాంచభౌతికమని అందరికీ తెలుసు. వాటన్నిట్లోనూ వాయువు అతి ముఖ్యమైనది. ఆహారం, జలం లేకుండా కొన్ని రోజులు ఉండవచ్చును గాని, గాలి లేకుండా ఒక క్షణమైనా జీవించలేము. మానవశరీరంలో ప్రాణ, అపాన, వ్యాన ఉదాన, సమానాలనే అయిదు వాయువులుంటాయనీ, వీటిలో వ్యానం శరీరంలోని సర్వావయవాల్లోనూ వ్యాపించి వుంటుందనీ మన ప్రాచీనులే చెప్పారు. ఆయావాయువులు అవి వుండవలసిన స్థానాల్లో ఉండకుండా తప్పిపోయివున్నప్పుడే వాపులూ, నొప్పులూ మొదలైన రోగాలు సంభవిస్తాయి.

కొన్ని వాయువులు బయటికి పోవలసి కూడా వుంటుంది. ఇతరములైన వాయునాళాలకు రంధ్రం పడితే దానిని పూడ్చి మళ్ళీ దానిలోనికి గాలిని ఎక్కించడం సులభ సాధ్యం. మానవ హృదయ స్థానంలోని ప్రాణవాయువు శరీరాన్ని విడిచిపెడితే దానిని తిరిగి లోపలికి ఎక్కించడం సాధ్యం కానే కాదు. అప్పుడు మానవ శరీరం నిష్ప్రయోజనమై పోతుంది.

మానవుడు గొప్ప ప్రతిభావంతుడు కావచ్చు. బలశాలి కావచ్చును. అన్ని విద్యలూ వచ్చివుండవచ్చును. మహాసామ్రాజ్యాలను పాలించ వచ్చును. కానీ, అతని శరీరంనుంచి అత్యంత సూక్ష్మమైన వాయువు నిర్గమించిందంటే తక్కినవన్నీ పటాపంచలై పోతాయి!

ప్రాణుల జీవితం వాయువుమీదనే ఆధారపడి ఉంది. అది ఎప్పుడు పోయేదీ ఎవ్వరికి తెలియదు. అందువల్ల మన జీవితం శాశ్వతమైనదని అనుకోకూడదు.

## వాయువెందుకు ప్రధానమైంది?

వాయుమార్గంగా వెళ్ళే యానాలు అతిత్వరగా ప్రయాణం చేస్తాయి. నేలమీద ప్రయాణంచేసే శకటాలలో వాయుపూరితములైన చక్రాలున్నవి తేలికగానూ, వేగంగానూ ప్రయాణం చేస్తాయిగదా!

వాటికి గాలి తక్కువయితే ప్రయాణం దెబ్బ తింటుంది. గొట్టాలకు రంధ్రంపడి గాలిపోతే వాహనం స్తంభించి పోతుంది. తర్వాత ఆ రంధ్రాన్ని మూసి, వాయువును నింపే చికిత్స చేస్తేనేగాని ప్రయోజనం ఉండదు.

రబ్బరు గొట్టాలలో వాయువు నిలిచి ఉండాలంటే దానికి రంధ్రాలు ఉండకూడదు. దాని ద్వారాన్ని బిగువుగా మూసి ఉంచాలి.

మానవ శరీర నిర్మాణం అతి విచిత్రమైనది! నవ రంధ్రాలూ ఉన్నా, శరీరంలోని వాయువులు ఆయా స్థానాల్లో వుంటాయి గాని పోవు.

ఈ విషయాన్ని మన పూర్వులు చక్కని పోలికతో ఇలా వివరించారు—

"నవద్వారే వశః కుంభే
ప్రాణవాతాంబు పూరితే,
తిష్ఠతీ త్యద్భుతం మన్యే
గచ్ఛతీతి కిమద్భుతమ్"

శరీరం తొమ్మిది చిల్లులతో కూడిన కుండ వంటిది. అది ప్రాణవాయువనే నీటితో నింపబడి ఉన్నది. ఆ చిల్లుల ఘటంలో నీరొట్టునంటే ప్రాణం పోకుండా వుండడమే ఎంతో అద్భుతం! ఆ ప్రాణ జలం కారిపోయినదంటే ఆశ్చర్యపడ నక్కరలేదు.

ఈ విషయాన్ని గమనించి, అస్థిరమైన జీవితం మీద ఆశపెట్టుకోక స్థిరమైనదానికోసం యత్నం చెయ్యడం ఉచితమైనది.

—బులుసు వేంకటరమణయ్య